క్లుప్తంగా

కరపత్రాల ఆవిష్కరణ



బాన్సువాడ: బాన్సువాడలో ఈ నెల 24న నిర్వహించే సరస్వతి దేవి మండల పూజ మహోత్సవానికి సంబంధించిన కరపత్రాలను ఆలయ ధర్మకర్త పోచారం శంభూరెడ్డి ఆవిష్కరించారు. సరస్వతి దేవి ఆలయంలో కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. వసంత పంచమి పురస్కరించుకుని ఆలయంలో వేడుకలను నిర్వహిస్తామని అన్నారు. పూజకు వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్, శ్రీశ్రీశ్రీ మంగళగిరి నర్సింహామూర్తి హాజరవుతున్నారని తెలిపారు. ఆలయ అర్చకులు సంతోష్‌శర్మ, దీక్షా స్వాములు తుకారం, దత్తు, శ్రీనివాస్‌గౌడ్, బస్వంత్, శంకర్, అరుణ్‌రెడ్డి, త్రిమూర్తి నాగరాజు తదితరులు ఉన్నారు.

డ్రెయినేజీ నిర్మాణ పనుల పరిశీలన



బాన్సువాడ : మున్సిపాలిటీ పరిధిలోని తాడ్కోల్ బీడీ వర్కర్స్ కాలనీలో కొనసాగుతున్న డ్రెయినేజీ నిర్మాణ పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో డ్రైనేజీలు, సీసీ రోడ్ల పనులు కొనసాగుతున్నాయని అన్నారు. అనంతరం జర్నలిస్టు కాలనీలో ఏర్పాటు చేయనున్న చిల్డ్రన్ పార్కు పనులను పరిశీలించారు. పనులను నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ఆయన వెంట నార్ల ఉదయ్ తదితరులున్నారు.

టీయూఎఫ్ జిల్లా కన్వీనర్‌గా మాలోత్ నవీన్‌కుమార్



కామారెడ్డి అర్బన్: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టీయూఎఫ్) కళాకారుల విభాగం జిల్లా కన్వీనర్‌గా మాలోత్ నవీన్ కుమార్‌ను నియమిస్తూ ఫోరం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి ఉత్తర్వులు జారీ చేశారు. నవీన్ కుమార్ కామారెడ్డి సనాతన సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులుగా రాష్ట్ర, దేశ వ్యాప్తంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మూడేళ్ల పాటు జిల్లా కన్వీనర్‌గా కొనసాగాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



మాచారెడ్డి: మండలంలోని బంజెపల్లిలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు హరిలాల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన పంచాయతీ కార్యదర్శి స్రవంతికి గ్రామస్తులతో కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామస్తులు సంజీవ్ నాయక్, అనిల్, మోహన్, శీను, కొమురయ్య పాల్గొన్నారు.

57వ సారి రక్తదానం



కామారెడ్డి అర్బన్: తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్న ఓ 13 ఏళ్ల బాలికకు అత్యవసరంగా ఐదు యూనిట్ల ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో బుధవారం జీడిపల్లి శ్రీనివాస్‌రెడ్డి 57వ సారి రక్తదానం చేసినట్లు రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా సమన్వయకర్త బాలు తెలిపారు. బాలికకు శ్రీనివాస్ రెడ్డి తాజా రక్తంతో పాటు బ్లడ్‌బ్యాంకులో నిల్వ ఉన్న మరో యూనిట్‌ను బుధవారం వినియోగించారని, మూడు రోజుల్లో మూడు యూనిట్ల కోసం ఓ పాజిటివ్ రక్తదాతలకు పిలుపు ఇచ్చామని సమన్వయకర్త బాలు తెలిపారు. జీడిపల్లి శ్రీనివాస్‌రెడ్డి 57వ సారి రక్తదానం చేయడంతో పలువురు అభినందించారు.

కొండ శ్రావణ్ 30వ సారి..



భిక్కనూరు: కాచాపూర్ గ్రామానికి చెందిన కైరం కొండ శ్రావణ్ బుధవారం రక్తదానం చేశారు. ఆయన రక్తదానం చేయడం ఇది 30 సారి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి మూడు నెలలకు ఒక్కసారి తాను రక్తదానం చేస్తున్నానన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు.



పోచారంలో రేషన్‌కార్డు జాబితాలో పేర్లు లేవని నిలదీస్తున్న గ్రామస్తులు



ఇబ్రహీంపేటలో తహసీల్దార్ వరప్రసాద్‌తో వాగ్వాదం చేస్తున్న ప్రజలు



ఘన్‌పూర్‌లో పథకాల జాబితాలో తమ పేర్లు ఎందుకు లేవని ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

వాగ్వాదాలు..నిలదీతలు.. నిరసనలు

ప్రభుత్వ పథకాల కోసం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలు బుధవారం వాగ్వాదాలు, నిలదీతలు, నిరసనల మధ్య కొనసాగాయి. చాలా గ్రామాల్లో జరిగిన సభల్లో రేషన్ కార్డుల జాబితాల్లో తమ పేర్లు లేవని అధికారులను ఆశావహులు నిలదీశారు. అలాగే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితాలో అనర్హుల పేర్లున్నాయని, భూములు లేని తమ పేర్లు లేవని పలు చోట్ల గొడవలకు దిగారు. అధికారులు సముదాయించే ప్రయత్నం చేశారు. అర్హత ఉన్న వారందరూ దరఖాస్తు చేసుకోవడానికి కౌంటర్లు ఏర్పాటు చేయడంతో చాలా చోట్ల ప్రజలు శాంతించారు. కొన్ని చోట్ల గ్రామ సభలను బహిష్కరించారు.

– సాక్షి నెట్‌వర్క్



కామలంచ గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు



దోమకొండ మండలం గొట్టిముక్కలలో ప్రజలను సముదాయిస్తున్న ఎంపీడీవో ప్రవీణ్ కుమార్



గుర్జకుంటలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవాలి



అల్మాజీపూర్ గ్రామసభకు హాజరైన ఆర్డీవో ప్రభాకర్



ఎల్లారెడ్డిలోని10వ వార్డులో దరఖాస్తులను స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీకాంత్



చిన్నశక్కర్గాలో మాట్లాడుతున్న తహసీల్దార్



చింతమాన్‌పల్లి గ్రామసభలో మాట్లాడుతున్న ఆర్డీవో రఘునాథరావు

ఎల్లారెడ్డిరూరల్: రేషన్ కార్డులు లేని వారు గ్రామసభలలో దరఖాస్తులు చేసుకోవాలని ఆర్డీవో ప్రభాకర్ అన్నారు. బుధవారం అల్మాజీపూర్ గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఏఎంసీ చైర్మన్ రజితా రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, వెంకట్రాంరెడ్డి తదితరులున్నారు.

పథకాల జారీ నిరంతర ప్రక్రియ

ఎల్లారెడ్డి: రేషన్ కార్డులు, ఇతర పథకాలు అనేవి ప్రభుత్వం నిరంతరం జారీ చేస్తుందని మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అన్నారు. బుధవారం పట్టణంలోని 10వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

మద్నూర్(జుక్కల్): సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికి ఇస్తామని తహసీల్దార్ ముజీబ్ అన్నారు. మండలంలోని చిన్న శక్కర్గా, దన్నూర్, సోమూర్ గ్రామాలలో బుధవారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. పేర్లు లేని వారు ఆందోళనకు గురికావద్దని, గ్రామసభలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

దోమకొండ: ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కామారెడ్డి ఆర్డీవో రఘునాథ రావు సూచించారు. చింతమాన్‌పల్లిలో జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పథకాలపై అవగాహన కల్పించారు. తహశీల్దార్ సంజయ్ రావ్, డిప్యూటీ తహసీల్దార్ రేఖ, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంఈవో విజయ్‌కుమార్, ఈజీఎస్ ఏపీవో రజని, తదితరులు ఉన్నారు.

సమాచారం..

మైనారిటీ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలలో 5వ తరగతి, ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ ప్రథమ సంవత్సరం ప్రవేశాలతో పాటు 6,7,8 తరగతుల్లో ప్రవేశాలకు ప్రక్రియ ప్రారంభమైందని, అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ జి.ప్రణీత ఒక ప్రకటనలో తెలిపారు. 6,7,8 తరగతుల్లో ప్రవేశాలకు కేవలం మైనారిటీ విద్యార్థులు, 5వ తరగతి, ఇంటర్‌కు మైనారిటీ, నాన్ మైనారిటీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు. తమ వద్ద అరబ్బీ తరగతులతో పాటు ఎంసెట్, నీట్, ఐఐటి ప్రవేశాలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు స్వయంగా లేదా 79950 57920 నంబర్‌కు సంప్రదించవచ్చన్నారు.

మిషన్ భగీరథకు నీటి సరఫరాకు బ్రేకు

నిజాంసాగర్/బిచ్కుంద(జుక్కల్): సింగూరు వాటర్ గ్రిడ్ ప్రధాన పైపులైన్ల మరమ్మతులు, ప్లాంట్ నిర్వహణ కారణంగా ఐదు రోజుల పాటు భగీరథ నీటి సరఫరా నిలిపేస్తున్నట్లు బుధవారం మిషన్ భగీరథ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26 వరకు సింగూరు వాటర్ గ్రిడ్ ద్వారా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచి పోనుంది. జుక్కల్, బాన్సువాడ, ఎల్లారెడ్డి, బోధన్ నియోజకవర్గాల్లోని 865 గ్రామాలకు నీటి సరఫరా నిలువనుంది. మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత కారణంగా గ్రామ పంచాయతీల్లో బోరు మోటార్లు, సింగిల్ ఫేజ్ మోటార్ల ద్వారా ప్రజలకు నీటిని సరఫరా చేయాలని సూచించారు.

'భారత రాజ్యాంగ నిర్మాతను గౌరవించుకుందాం'



బాన్సువాడ రూరల్: భారత దేశానికి రాజ్యాంగం అందించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని సామాజిక కార్యకర్త బంగారు సాయిలు అన్నారు. బుధవారం ఆయన ఏఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్‌తో కలిసి బాన్సువాడ సబ్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయికి వినతిపత్రం అందించారు. జెండా ఆవిష్కరణ జరిగే ప్రతి చోట భారత రాజ్యాంగ నిర్మాత ఫొటో ఉండేలా ఉత్తర్వులు జారీ చేయాల్సిందిగా కోరారు. దళిత నాయకులు రాజారాం, ప్రవీణ్‌కుమార్, రవి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న చెరుకు క్రషింగ్

సదాశివనగర్(ఎల్లారెడ్డి): అడ్లూర్ ఎల్లారెడ్డి గాయత్రి షుగర్స్ ఫ్యాక్టరీలో చెరుకు క్రషింగ్ ముమ్మరంగా కొనసాగుతుంది. మంగళవారం నాటికి 2 లక్షల 32 వేల 753 టన్నుల క్రషింగ్ జరిగినట్లు ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు తెలిపారు. పర్మిట్ల ఆధారంగా క్రషింగ్‌ను చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

త్వరలో సొంత భవనంలోకి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

- ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి



భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న కామారెడ్డి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం పనులు వేగవంతంగా పూర్తయ్యేలా కృషి చేసి త్వరలోనే నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తామని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పాతరాజంపేట వద్ద ఇరుకు గదిలో కొనసాగుతున్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలోని సమస్యలను అధికారులు, సిబ్బంది, స్టాంప్ వెండర్లు తన దృష్టికి తీసుకొచ్చారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా ఫిబ్రవరిలో సొంత భవనంలోకి కార్యాలయం తరలించేలా చేస్తానని చెప్పారు.

మైనారిటీ పాఠశాలల్లో చేరాలని ప్రచారం



ప్రచార కరపత్రాలు అందిస్తున్న అధ్యాపకులు

బాన్సువాడ రూరల్: తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలల్లో ప్రవేశం కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని మండలంలోని పలు గ్రామాల్లో ఆయా పాఠశాలకు చెందిన అధ్యాపకులు, సిబ్బంది ప్రచారం చేపట్టారు. బిచ్కుందలోని బాలుర పాఠశాల, కళాశాలకు చెందిన అధ్యాపకులు దేశాయిపేట్, చిన్న రాంపూర్, ఇబ్రహీంపేట్, పోచారం తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి ప్రచార కరపత్రాలు అందించారు. 5వ తరగతిలో పూర్తి సీట్లతో పాటు ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ, బైపీసీల్లో 40 చొప్పున సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. మైనారిటీ విద్యార్థులకు 75శాతం, నాన్‌మైనారిటీ విద్యార్థులకు 25శాతం సీట్లు రిజర్వేషన్ల ప్రకారం కేటాయిస్తారన్నారు. అధ్యాపకులు మజర్, అనిల్, కాశీనాథ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికి సంక్షేమ పథకాల ఫలాలు



తిమ్మాపూర్ గ్రామ సభలో ప్రజలతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి

బాన్సువాడ: అర్హులందరికి సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. బుధవారం ప్రజాపాలనలో భాగంగా పట్టణంలోని 8, 9, 10, 11 వార్డుల్లో నిర్వహించిన వార్డు సభలకు ఆమె హాజరై మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు వార్డు, గ్రామాల్లో నిర్వహించే సభలో చదివి వినిపిస్తారని అన్నారు. జాబితాలో పేర్లు లేని వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చునని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, తర్వాత కూడా మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయవచ్చునని అన్నారు. అభ్యంతరాలుంటే పూర్తి వివరాలు తెలియజేయాలని సూచించారు. అనంతరం బీర్కూర్ మండలం తిమ్మాపూర్‌లో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ శ్రీహరిరాజు, వార్డు కౌన్సిలర్లు గుడమల లింగం, కనుకుట్ల రాజు, వెంకట్, రమాదేవి, రవీందర్‌రెడ్డి, గులెపల్లి శంకర్, కొంకి విఠల్ తదితరులున్నారు.

తిమ్మాపూర్‌లో తాగునీటి ఎద్దడి

- పట్టించుకోని అధికారులు



చెడిపోయిన బోరువద్ద తిమ్మాపూర్ గ్రామస్తులు

గాంధారి(ఎల్లారెడ్డి): తిమ్మాపూర్‌లో 20 రోజుల నుంచి తాగు నీటి ఎద్దడి నెల కొంది. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపించారు. గ్రామంలో ఒకే బోరుకు అమర్చిన సింగిల్ ఫేస్ మోటారు ద్వారా తాగు నీరు సరఫరా అవుతుందన్నారు. 20 రోజుల క్రితం ఆ మోటారు కాలిపోయిందన్నారు. అప్పటి నుంచి తాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇంచార్జ్ కార్యదర్శికి సమస్యను వివరిస్తే గ్రామ పంచాయితీలో డబ్బులు లేవంటున్నారని ఆరోపించారు. ఇదే సమస్యను ఎంపీవో లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకెళ్తే చేయిస్తానని అన్నారే తప్ప ఇప్పటికీ చేయించలేదన్నారు. బుధవారం గ్రామ సభకు వచ్చిన ఎంపీవోతో బోరు మోటారు మరమ్మతు చేయించాలని కోరారు. స్పందించిన ఎంపీవో ప్రస్తుతానికి జీపీలో డబ్బులు లేవని గ్రామస్తులు మరమ్మతుల చేయించుకుని బిల్లును తనకు ఇస్తే డబ్బులు రాగానే చెల్లించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

సాందీపని కళాశాలలో మెగా జాబ్‌మేళా



కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని సాందీపని డిగ్రీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్(టాస్క్) ఆధ్వర్యంలో బుధవారం మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ మేళాకు 351 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా 51 మందిని ఎంపిక చేసి ఉద్యోగ అవకాశం కల్పించారు. టాస్క్ ఆర్ఎం శ్రీనాథ్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ హరిస్మరణ్ రెడ్డి, ప్రిన్సిపల్ సాయిబాబు, అకాడమిక్ ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్, టాస్క్ ఇన్‌చార్జి గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్కండేయ ఆలయ కమిటీ ఎన్నిక



మద్నూర్(జుక్కల్): మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో పద్మశాలి కులస్తుల ఆధ్వర్యంలో నూతన ఆలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉత్తూర్‌వార్ నాగేశ్, కార్యదర్శిగా అంబట్‌వార్ సంతోష్, ఉపాధ్యక్షుడిగా ఉష్కల్‌వార్ సురేశ్, కోశాధికారిగా ఉష్కల్ వెంకటేశ్, కమిటీ సభ్యులుగా రచ్చ కుశాల్, జగదీశ్, సంతోష్, శ్రీధర్, లక్ష్మణ్, శశికాంత్, గంగాధర్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు.

'పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తాం'



పరీక్షలను పరిశీలిస్తున్న అధికారి షేక్ సలాం

లింగంపేట(ఎల్లారెడ్డి): ఇంటర్మీడియట్ పరీక్షలు జిల్లా వ్యాప్తంగా పకడ్బందీగా నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం చెప్పారు. బుధవారం ఆయన లింగంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర కళాశాలలో నిర్వహిస్తున్న సివిక్స్, గణితం, బాటనీ ప్రి ఫైనల్ పరీక్షలను పరిశీలించి మాట్లాడారు. వార్షిక, ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 30న పర్యావరణ పరిరక్షణ పరీక్షలు, 31న, ఫిబ్రవరి 1న ఇంగ్లీష్ ప్రాక్టికల్స్, 3 నుంచి సైన్స్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. కళాశాల ప్రిన్సిపాల నరేందర్, అధ్యాపకులు ఉన్నారు.

మంచి ఫలితాలు సాధించాలి

ఎల్లారెడ్డి: ఇంటర్‌లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఇంటర్ నోడల్ ఆఫీసర్ సలాం అన్నారు. బుధవారం ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని అన్నారు. ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారికి 1980–82 బ్యాచ్ విద్యార్థులు రూ.10 వేల నగదును అందిస్తారని తెలిపారు. ప్రిన్సిపల్ నిజాం తదితరులున్నారు.

ఇందిరమ్మ మోడల్ హౌజ్ నిర్మాణానికి భూమి పూజ



రాజంపేట: రాజంపేట మండల పరిషత్ కార్యాలయం పరిధిలో ఇందిరమ్మ మోడల్ హౌజ్ నిర్మాణానికి బుధవారం అధికారులు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు మోడల్ హౌజ్ నిర్మాణ పనులు ప్రారంభించినట్లు మండల ప్రత్యేక అధికారి అపర్ణ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘురాం, హౌసింగ్ డిప్యూటీ ఇంజినీర్ సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్‌ను పరిశీలించిన చైర్‌పర్సన్



కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని సిరిసిల్లారోడ్డులో ప్రమాదవశాత్తూ దగ్ధమైన 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ బుధవారం సందర్శించారు. ప్రమాదానికి గల కారణాలను జిల్లా విద్యుత్ శాఖాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట కమిషనర్ స్పందన, డీఈ వేణుగోపాల్, ఆర్‌వో రవిగోపాల్ తదితరులున్నారు.

సంక్షిప్తం

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



లింగంపేట(ఎల్లారెడ్డి): భవానిపేటలో బుధవారం సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. రూ. 5 లక్షలతో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి రఫియోద్దీన్, సాయిలు, దర్శనం సాయిలు, నాగులూరి సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

నడిమితండాలో..



రాజంపేట: నడిమితండా గ్రామ పంచాయతీ పరిధిలోని లేతమామిడి తండాలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించినట్లు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు దేవిసింగ్ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎస్టీ వినోద్‌కుమార్, నాయకులు షేర్ సింగ్, బల్ సింగ్, రమేష్, జవహర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి అన్నారు. సంతాయిపేట్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై అవగాహన కల్పించారు. పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ నాయకులు లక్ష్మణ్, శివాజీ, విఠల్, బాలంబాయి, సాయవ్వ, కిషన్‌రావు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

పోస్టాఫీస్ భవన నిర్మాణం చేపట్టాలని వినతి

నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్ మండల కేంద్రంలో సబ్ పోస్టాఫీసుకు సొంతభవన నిర్మాణం చేపట్టాలని బుధవారం నిజామాబాద్ జిల్లా పోస్టాఫీసు సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేశారు. సొంత భవనం లేక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు నీలుపటేల్, దాదారావ్ పటేల్, సాయాగౌడ్, రమేష్, బొల్లి గంగాధర్, మాధవ్‌రావ్ దేశాయ్, మారుతి అయిల్వార్, విఠల్ తదితరులున్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం



ఎల్లారెడ్డిరూరల్: అడివిలింగాల జెడ్పీ పాఠశాలకు గ్రామానికి చెందిన సంగమేశ్వర్‌రెడ్డి రూ.30 వేల నగదును విరాళంగా అందించినట్లు ప్రిన్సిపల్ శివనర్సింహారావు తెలిపారు. పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సంగమేశ్వర్‌రెడ్డి పాఠశాల అభివృద్ధికి బుధవారం రూ.30వేలు ఇవ్వగా గతంలో కూడా రూ.20 వేలు ఇచ్చినట్లు చెప్పారు.